విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శనివారం 01 నవంబరు 2025 8 పేజీలు

తుపాను నష్టం అంచనా

- ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల సహాయక చర్యలు
- బాధితులకు అండగా ఉంటామంటూ భరోసా
- పంట నష్టపరిహారం అంచనాల్లో అధికారులు
- దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులపై ఆరా
- నష్టంపై నివేదిక తయారీ చేస్తున్న అధికారులు
- కొత్తపట్నం నాగులుప్పలపాడు మండలాల్లో పర్యటించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : మొంథా తుపానుతో జిల్లా అతలాకుతలమైంది. వేలాది ఎకరాలు పంటలు నీట మునిగాయి. రోడ్లు కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. ఇక అనేక ముంపు ప్రాంత కాలనీలు నీట మునిగి ఆస్తినష్టం సంభవించింది. దీంతో జిల్లాలో జరిగిన నష్టం పై అధికార యంత్రాంగం దృష్టి సారించారు. అన్ని శాఖల పరంగా జరిగిన నష్టాన్ని నివేదికలు తయారు చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లు, చెరువులను పరిశీలించారు. మొంథా తుపాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో వర్షం నీటిని త్వరగా క్లియర్ చేసేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలంలో పర్యటించి ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కొత్తపట్నం రోడ్డు లోని టిడ్కో ఇళ్ళ సమీపంలో మొంథా తుపాను కారణంగా ముంపుకు గురై ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం అల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, అల్లూరు - ఆలూరు రోడ్డులో నిర్మాణంలో వున్నా బ్రిడ్జి నిర్మాణాన్ని, అల్లూరులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద, బహింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించి అధికారుల నుండి మిగతా 2 లో ...

రైతులకు అండగా ప్రభుత్వం

- 2300 హెక్టార్లకు పైగా పంటలకు నష్టం
- అందరికీ నష్టపరిహారం చెల్లిస్తాం
- అధికారులు ముందస్తు చర్యతో కొంత మేరకు తగ్గిన నష్టం
- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మొంథా తుఫాన్ కారణంగా పంట దెబ్బతిని నష్ట పోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండల పరిధిలోని అంకేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో మొంథా తుఫాన్ నేపథ్యంలో దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించి, అధికారులు, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మొంథా తుఫాన్‌తో విపరీతంగా వర్షాలు కురవడంతో జిల్లాలో సాగు చేసిన 2,300 హెక్టార్లలోని సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకు పంటలకి నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను సమగ్రంగా మిగతా 2 లో ...

కార్మికుల హక్కులను కాపాడుకుందాం

- ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో రిమ్స్ శానిటేషన్ వర్కర్స్, నగరముతా వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ యూనియన్ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జెండాలు ఎగురవేశారు. ముఠా వర్కర్స్ రాష్ట్ర నాయకులు సుభాన్ నాయుడు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులను కలరాస్తున్నదని, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లుగా తీసుకొచ్చారని. రిమ్స్ శానిటేషన్ యూనియన్ వద్ద ఏఐటీయూసీ జండా యూనియన్ సీనియర్ నాయకులు ఎస్‌డి సర్దార్ జండా ఆవిష్కరణచేసి మాట్లాడుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 1920 అక్టోబర్ 31న లాలా లజపతిరాయ్ అధ్యక్షతన బొంబాయి నగరంలో మొట్టమొదటిసారిగా స్థాపించబడినదని నాటి నుండి నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రంగ సంక్షేమం కోసం హక్కుల కోసం హక్కుల సాధనకై ఏఐటిసి పోరాడు తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసరావు, ముఠా కార్మిక సంఘం నగర కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట్రావు రిమ్స్ శానిటేషన్ యూనియన్ నాయకులు హనుమయ్య, సుబ్బారావు, బాబురావు, షాజిత్ పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

- అట్టహాసంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏఐటీయుసీ 106వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీబీసీ రోడ్డులోని ఎర్రటవళ్ల ముఠా కార్మికుల యూనియన్ కార్యాలయంలో వద్ద ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ కామ్రేడ్ జేబీ శ్రీధర్, కామ్రేడ్ ముత్తి రెడ్డి బాల నాయుడు స్థూపలా వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ జండా జెండాను ఆవిష్కరణ చేశారు. తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట ఏర్పడిన ట్రేడ్ యూనియన్ ఏఐటీయుసీ అన్నారు. స్వాతంత్ర రాకపూర్వం స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ మొట్టమొదటి అధ్యక్షుడిగా ఏర్పడిన ఏఐటీయూసీ నాటి నుంచి నేటి వరకు అలుపెరుగక కార్మికుల కోసం కర్షకుల కోసం నిత్యం ఎర్రజెండా ఎత్తిపెట్టి పోరాటాలు చేస్తుందని ఆయన అభివర్ణించారు. కార్మికుల సంక్షేమ చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, కార్మికుల చట్టాలను కుదించి, కార్మిక హక్కులను కాలరాసే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని భవిష్యత్తులో దీటైన సమాధానం చెబుతామన్నారు. భారతదేశానికి స్వాతంత్రం రాక ముందు ఏర్పడ్డ కేంద్ర కార్మిక సంస్థ ఏఐటీయుసీ మిగతా 2 లో ...

తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం సక్రమంగా అందించాలి : కలెక్టర్ 2 లో..

చిత్తశుద్ధితో రైతులను ఆదుకోవాలి : దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి 2 లో..

దేవుడి సొమ్ము గోల్‌మాల్ 4 లో..

ఎన్‌జీవో అధ్యక్షులుగా బీవీ శ్రీనివాసశాస్త్రి

విశాలాంధ్ర-మార్కాపురం : నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం స్థానిక ఎన్‌జీవో హోంలో ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా బీవీ శ్రీనివాసశాస్త్రి, అసోసియేటెడ్ అధ్యక్షులుగా వి అంజయ్య, ఉపాధ్యక్షులు సీ.రామచంద్రారెడ్డి, ఆర్‌వి సుబ్బారావు, జీవీ నాగమోహన్, వి బాలవిజయకుమారి, సెక్రటరీగా జె.రవికిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎ.భరత్‌భూషణ్, జాయింట్ సెక్రటరీలుగా ఎం లోహిత్‌సాయి, బి.భరత్‌రాజు, సరస్వతి, కోశాధికారిగా వై.రమేష్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గిద్దలూరు ఎన్‌జీఓ అసోసియేషన్ అధ్యక్షులు టి.నరేష్ బాబు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాసశాస్త్రిలతో పాటు కమిటీ సభ్యులను ఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శరత్ కుమార్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఒద్దుల వీరారెడ్డి, ఏపీయూడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణలు అభినందించారు.

తుఫాన్ నష్టం అంచనా

(మొదటిపేజీ తరువాయి)

వివరాలను అడిగితెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో నిలిచిపోయిన వర్షం నీటిని బయటకు పంపేలా అవసరమైన చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, నాగులుప్పలపాడు మండలం, చదలవాడ ఎస్.టి కాలనీని సందర్శించి ముంపుకు గురైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ, పునరావాస కేంద్రంలో భోజన వసతులు ఎలా వున్నాయి, త్రాగునీరు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ వాగు నుండి నీటిని విడుల చేయడంతో ఈ కాలనీ మొత్తం ముంపుకు గురైందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే రోడ్లు ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ కాలనీ లో వైద్య బృందాలను పంపి వైద్య అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఈ సందర్భంగా వైద్యాదికారులను ఆదేశించారు. అనంతరం చదలవాడ లోని రామన్న చెరువును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, కొత్త పట్నం మండల ప్రత్యేక అధికారి, డి ఆర్ డి ఏ పిడి నారాయణ, నాగులుపాడు మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, మత్స్య శాఖ జేడి శ్రీ శ్రీనివాస రావు ఉన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవటం జరుగుతుందన్నారు. తుఫాన్ కారణంగా పాడైపోయిన రోడ్ల పునర్నిర్మాణ అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. అంచనాలు పూర్తయిన వెంటనే రోడ్లను పునర్నిమిస్తామన్నారు. తుఫాన్ సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడడంలో జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయ ఉద్యోగుల వరకు అందరి సేవలు అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తుఫాన్ విపత్కర పరిస్థితిలో కూడా వారి విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గార్ల పర్యవేక్షణ, ఆర్.టి.జి.ఎస్ నిర్వహణ మూలంగానే విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోగలిగామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులను టెలి కాన్ఫరెన్స్ ద్వారా అప్రమత్తం చేస్తూ అధికారులతో ప్రజలకు సహాయక చర్యలలో అందుబాటులో ఉంచారన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నిత్యవసర వస్తువులు సరఫరా చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం సక్రమంగా అందించాలి

కలెక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి జెసి,డిఆర్‌ఓ,డి ఎస్ ఓ,డి యం సివిల్ సప్లై, జిల్లా వ్యవసాయ అధికారి, నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, తహశీల్దార్లు, యంపీడీఓలు, ఇరిగేషన్ అధికారులు,ఏపియంలుతో జిల్లా కలెక్టరేట్ లోని కమ్యాండ్ కంట్రోల్ రూమ్ నుండి తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందించే సహాయంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ సందర్భంగా 5 రోజులు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లలేనందున వారికి,తుఫాన్ సందర్భంగా మగ్గం పనులకు ఆటంకం కలిగిన బాధ్యతలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పునరావాస కేంద్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి 25 కేజీలు బియ్యం,కేజీ చెక్కర,కేజీ,పామాయిల్,కేజీ కందిపప్పు అందజేయడం జరుగుతుంది.జిల్లాలో 12,671 మంది మత్స్య కారుల కుటుంబాలకు, 8567 చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కేజీలు బియ్యం, చెక్కర కేజీ, కందిపప్పు,పామాయిల్ లీటర్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్న 20 వేల మందికి వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలు భోజనం చేసి రాత్రి వేళలో పునరావాస కేంద్రంలో ఉన్న వారికి మాత్రమే వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న కుటుంబంలో ఎంత మంది ఉన్నాను రూ.3 వేలు మాత్రమే అందజేయడం జరుగుతుంది, ఇద్దరు ఉంటే రెండు వేలు, ఒక్కరు ఉంటే వెయ్యి మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఫోన్ నెం,బ్యాంక్ ఖాతా నెం,ఆధార్ నెం తప్పనిసరిగా ఉండాలని, బ్యాంక్ ఖాతా లేని వారికి చేతికి నగదు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి డిఆర్ ఓ,గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏ ఓ.మల్లి ఖార్జునరావు, సిపిఓ.ఏ.ఎస్.రాజు, మత్స్య శాఖ ఏడి,శ్రీనివాస్ నాయక్, జీ.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ యశ్వంత్ వ్యవసాయ, డిఎస్ఓ,సివిల్ సప్లైస్ డియం, ఉద్యాన శాఖ డిడి తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో రైతులను ఆదుకోవాలి

దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: మొంతా తుఫాన్‌తో నష్ట పోయిన రైతులను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకోవాలంటూ వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి, పొగాకు పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. గత ఏడాది పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక నష్టపోయామని, ఈ ఏడాది అప్పులు చేసి పంటలు సాగు చేస్తే తుఫాన్ నిండా ముంచేసిందంటూ పలువురు రైతులు ఆయన ఎదుట వాపోయారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఒక భరోసా ఉండేదని, పండిన పంటకు మంచి ధర వచ్చిందని, నష్ట పోయినా క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా డబ్బు వచ్చిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేకపోగా క్రాప్ ఇన్సూరెన్స్ సైతం రైతులు తమ సొంత డబ్బుతో కట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దర్శి నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాలకు పంట నష్టం వాటిల్లిందని, సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో తారతమ్యాలు లేకుండా నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టం పరిహారం అందించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున తాము ఎప్పుడూ రైతులకు అండగా ఉంటూ న్యాయం జరిగేలా పోరాడుతూనే ఉంటామని శివప్రసాదరెడ్డి తెలిపారు. అనంతరం పెద్దగుడిపాడు గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న తాంధ్ర సుబ్బయ్య గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ ఎగ్గోని కుమారి నాసర్‌బాబు, మాజీ సర్పంచ్ కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, బోరెడ్డి వెంకటరామిరెడ్డి, కె.శేషారెడ్డి, కనకం నరసింహారావు, వెర్రి అంజిరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, సయ్యద్ ముజాయిద్, షేక్.రసూల్, వడ్లమూడి బుజ్జి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్ తదితరులున్నారు.

ఘనంగా శ్రీ భవ్య క్లినిక్ ప్రారంభం

విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక ఒంగోలు ఆర్టీసీ డిపో ఎదుట నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ భవ్య రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ క్లినిక్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలుకు అన్ని విభాగాల స్పెషలిస్ట్ వైద్య హాస్పిటల్స్ రావడం శుభ పరిణామం అన్నారు. జిల్లా వాసులు అత్యధిక మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, విజయవాడ, చెన్నై వంటి ప్రాంతాలకు పోకుండా ఒంగోలులోనే తక్కువ ఖర్చులతో అత్యధిక మెరుగైన వైద్యం దొరుకుతుందని తెలిపారు. జిల్లా వాసులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ చింతల భవ్య , డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ కీళ్ల నొప్పులు, తేడా వాపులు మరియు ఉదయం పూట కీళ్లు బిగిసుకుపోవడం, మోకాళ్ళ నొప్పి, మోకాళ్ల అరుగుదల, మడమ నొప్పి, మడమ వాపు వచ్చి నడవలేకపోవడం, నోటి పూత, జుట్టు రాలిపోవడం, ముఖంపై, చెంపలపై ఎర్రటి మచ్చలు, చర్మం నల్లబడుట, పిల్లలలో కీళ్లనొప్పి, కేరళ వాపు వచ్చి జ్వరం రావడం, కండరాలను నొప్పి, నరాల మరియు కండరాల బలహీనత, ఎర్ర రక్త కణాలు, మరియు తెల్ల రక్త కణాలు ప్లేట్స్ లెట్స్ తరచూ తగ్గటం, వైరల్ అర్థ రైటిల్స్, చికెన్ గున్యా ఆర్థరైటిస్, వరుసగా గర్భస్రావం కావడం, నెలలు నిండుకుండనే ప్రసవం కావడం, రక్తంలో యూరిక్ యాసిడ్ పెరగటం వ్యాధులకు అత్యధిక చికిత్స విధానంతో చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, టిడిపి నాయకులు, ఒంగోలు నగరంలోని పలువురు వైద్యులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

(మొదటిపేజీ తరువాయి)

అని,కార్మిక హక్కులను సాధించడంలో ఏఐటీయూసీ చేసిన పోరాటాలు వర్ణానీతమన్నారు.కార్మికుల సంక్షేమాన్ని గాల్లోకి వదిలేసిన ప్రభుత్వాల పతనం తప్పదని హెచ్చరించారు.

– ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుంచి రక్తం చిందించి అనేక కార్మిక చట్టాలను సాధించుకున్నటువంటి ఏకైక దేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటీయుసీ అని కొనియాడారు.నేటి పాలకులు నాటి చట్టాలను కార్మికులకు అండగా తోడుగా ఉండే బాషత కలిగించే కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడులుగా చేసి కార్మికులకు రావలసిన రాయితీలను రద్దు చేసినటువంటి ప్రభుత్వాలు నేడు అధికారంలో ఉన్నాయని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారన్నారు. దేశ సంపదను అదాని,అంబానీ కంపెనీలకు అప్పగిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదన్నారు.

కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవడానికి ఏఐటీయూసీ యూనియన్ అండగా ఉంటుందన్నారు. ప్రధానమంత్రి మోడీ, కార్పొరేట్ సంస్థలకు కార్మికులు తగిన బుద్ధి చెబుతారన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, ముఠా యూనియన్ నాయకులు ఎలమంద, జాన్సన్, కాటూరి రాముడు, తాత సాంబశివరావు, కీర్తి మురళి,మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, ఫణింద్ర, అంజి, పూర్ణ, బోనాసి నాగరాజు, కొండల్ రెడ్డి, నరసింహ, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనే ఏఐటీయూసీ లక్ష్యం

జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరిలోని దర్శి చెంచయ్య భవనం వద్ద శుక్రవారం ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యత అలాగే వారి యొక్క హక్కుల సాధన కోసం ఏఐటియుసి ఏర్పడిందని తెలిపారు. ఏఐటియుసి ఏర్పడి నేటికీ 106 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్న తరుణంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అసంఘటిత కార్మికులు పోరాటం చేశారని పేర్కొన్నారు. వారి పోరాట ఫలితంగా 8 గంటల పని దినాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యవస్థను కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. 49 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి రోజుకి 10 గంటలు పని దినాలను తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోచుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందన్నారు. ముందుగా కనిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మిక రాష్ట్ర నాయకులు నాసర్ వలి ఏఐటియుసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జులు బాల్రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, మున్సిపల్ యూనియన్ నాయకులు కోటయ్య, అశోక్, కిరణ్, శేఖర్, మధు, మస్తాన్, తాజుద్దీన్, ఐజాక్, రత్తయ్య, రవి, ఖాదర్ వలీ, శామ్యూల్, యేసయ్య, శేషయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బషీర, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : కార్మిక, కష్టజీవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గత 106 సంవత్సరాలుగా దేశంలో పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద యూనియన్ ఏఐటీయూసీ అని ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య అన్నారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలో కార్మికుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె కాశిం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అందె నాసరయ్య మాట్లాడుతూ ఏఐటీయూసీకి దేశ చరిత్రలో ఘనమైన భాగస్వామ్యం ఉందని, స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్ర్యానంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రశంసలను అందుకున్న కార్మిక సంఘం ఒక్క ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. కార్మిక హక్కుల కోసం, అలాగే దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్న చరిత్ర ఏఐటీయూసీకి ఉందని అన్నారు. ఎన్నో కార్మిక సంఘాలు దేశంలో ఆవిర్భవించి అంతలోనే ముగిసిపోయాయని అయితే ఒక్క ఏఐటీయూసీ మాత్రం కార్మికులు, కర్షకులు విద్యార్థులు, యువత, మహిళలు, మేథావి వర్గాల సంపూర్ణ మద్దతుతో రోజురోజుకు మరింత విస్తరిస్తుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 11 సంవత్సరాల మోడీ కాలంలో కార్మిక హక్కులకు భంగం కల్గించే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొస్తుందని దీని వలన కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుప్పట్ల కాశయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కేశవరావు ఉన్నారు.

ఏఐటీయూసీ జెండా కార్మికులకు అండ

జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటంచెట్టి

విశాలాంధ్ర-దర్శి : దర్శి పురపాలక సంఘం పొదిలి రోడ్డులో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏఐటియుసి జెండాను ప్రముఖ వ్యాపారవేత్త కేసరి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఏఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటం శెట్టి హనుమంతు రావు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక సంఘలకు ఏఐటియుసి ముందుండి పనిచేస్తుందని ఆయన అన్నారు. తొలుత ఏఐటీయూ దినోత్సవ సందర్భంగా కేకును చంద్ర శ్రీనివాసరావు కేసరిరాం భూపాల్ రెడ్డి మోలే గోపిరెడ్డి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, కార్మికులకు పంచిపెట్టారు. అనంతరం ముఠా కార్మిక సంఘం నాయకులు మజ్జిగ ప్యాకెట్లు తిను బం డారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి కృష్ణారెడ్డి, కె.లక్ష్మీ రెడ్డి,ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులు, బి. శ్రీను, ఆవుల చిన్న ముత్యాలు, వి.శ్రీను, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ కార్యదర్శి సింగరకొండ శ్రీను, జిల్లా ఎన్ ఎస్ పి డిప్యూటీ కార్యదర్శి జివి సుబ్బయ్య, ఆటో రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు జగన్, దర్శి పురపాలక సంఘం యూనియన్ నాయకులు ఇర్మియా, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం మండల సిపిఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఏఐటీయూసీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు దాసరి మల్లికార్జున్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1920లో బొంబాయి నగరంలో ఏర్పడిన ఏఐటియుసి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆనాడు దేశ స్వాతంత్రం కోసం కార్మికులను సమీకరించి ఉద్యమించినటువంటి చరిత్ర కలిగినది ఏఐటీయూసీ అన్నారు.అమెరికా సికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి సాధించుకున్నదని అన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి పాలకులు, కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేకవిధానాలను అవలంబిస్తున్నారని ,కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ త్రిపురాంతకం మండల సహాయ కార్యదర్శి ఎస్కే కాసిం ఎన్ఎస్పి శాఖ కార్యదర్శి పవన్ కుమార్, టైలర్ అసోసియేషన్ నాయకులు దాదాసాహెబ్ భవన నిర్మాణ కార్మిక నాయకులు పల్లె మరియదాస్, కార్పెంటర్ యూనియన్ నాయకులు, గూడూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఆవుల యోగయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలన్నారు. కనీస వేతనం రూ 26,000 లు నిర్ణయించి అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఎర్రజర్ల శివయ్య, నక్కా తిరుపతయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్కే పీరా, పిచ్చిరెడ్డి, లాల్సా తదితరులు పాల్గొన్నారు.

‘నన్నూరు’ మృతికి సీపీఐ నేతల సంతాపం

విశాలాంధ్ర-పామూరు : సిపిఐ మండల సమితి సభ్యులు, గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్ నన్నూరి సీతారామయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు శుక్రవారం సీతారామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ సీతారామయ్య మరణం పార్టీకి చేరిన లోటు అన్నారు. విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ సిపిఐ సభ్యత్వాన్ని స్వీకరించారని తెలిపారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తూ పంచాయతీ ఎన్నికలలో వార్డ్ మెంబర్‌గా గెలుపొందారని అన్నారు. ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పి ప్రభాకర్, సహాయ కార్యదర్శి సూరిబాబు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సిపిఐ నాయకులు ఇర్రి వెంకటరెడ్డి, పేరం రఘునాథ రెడ్డి, రమణా రెడ్డి, మహేష్, తదితరులు ఉన్నారు.

ఎం.ఎల్.నారాయణ సంతాపం

సిపిఐ మండల సమితి సభ్యులు నన్నూరు సీతారామయ్య మృతి బాధాకరమని, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. సీతారామయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతిని నారాయణ తెలియజేశారు.

ఒంగోలుకు కొత్తదనం పరిచయం..రవిశంకర్ గ్రూప్‌కే సాధ్యం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులో ఏదైనా కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది ఒక్క కంది రవిశంకర్ కు మాత్రమే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు అన్నారు.ఒంగోలు రవి ప్రియ మాల్ లో కంది రవిశంకర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఒంగోలు నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించి నిర్వాహకులైన కంది సాయినాథ్,కంది విష్ణుమోహనలను అభినందించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఒంగోలు ప్రజలకు ఏదో ఒక కొత్తదనాన్ని పరిచయం చేసేందుకు కంది రవిశంకర్, ఫ్యామిలీ ముందుంటారని, తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటారని వాటి వల్లే ఒంగోలు నగరానికి కార్పొరేట్ కళ వస్తుందని పేర్కొన్నారు. తాజాగా ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఇక్కడ స్థాపించడం మంచి శుభ పరిణామం అన్నారు. రవిశంకర్ గ్రూప్స్ యండి కంది రవిశంకర్ మాట్లాడుతూ అనేక రకాలైన గేమ్స్ తోపాటు చిన్న పిల్లల బర్తడేలు చేసుకోవాలంటే ఇది అనువైన ప్లేస్ అని, అతి తక్కువ ఖర్చుతో ఇక్కడ చక్కగా పిల్లల బర్త్డేలు చేసుకోవచ్చని అన్నారు. ఎప్పటినుండో తన వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్‌కీ రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అలానే సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ రవిశంకర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, మండవ మురళీకృష్ణ, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఫౌండర్ సీఈవో కంది సాయినాథ్, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ డైరెక్టర్ కంది విష్ణు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడి సొమ్ము గోల్‌మాల్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఊరుల్లో ఉండే గుడిని మింగేవాడు ఒకడు అయితే గుడిలోని లింగాని సైతం మింగేవాడు మరొకడు అన్నట్టు మండలంలోని మట్టిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని గల శివాలయం దేవస్థానం పరిస్థితి అలా ఉంది. శివాలయం అభివృద్ధి కొరకు సుమారు 41.5 సెంట్లు వ్యవసాయ భూమి దేవాలయానికి ఉంది. పొలాలపై కౌలు వసూళ్లు ఖర్చులు పూజారుల జీత బత్యాలు నిర్వహిస్తున్నారు. గత ఆరు నెలల నుండి దేవాలయ అర్చకులకు ఆలయ ఇతర నిర్వహణ ఖర్చులకు సైతం ఆదాయం లేదని తెలపడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. వ్యవసాయ భూమి కౌలు 8.22 లక్షల రూపాయలు చెల్లించినప్పటికీ ఆదాయం లేదనడంతో రైతులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం

చేశారు. ఈ విషయంపై పలుమార్లు సాధారణ సమావేశం ఏర్పాటు చేయాలని ఈవోని కోరినప్పటికీ పలుమార్లు వాయిదా వేసుకుంటూ వచ్చి శుక్రవారం దేవాలయ సమావేశంలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఈవో కే శ్రీనివాసరావును వివరాలు కోరగా ఆయన 2024 ఆర్థిక సంవత్సరంలో బాధ్యతలు చేపట్టే సమయానికి గతంలో 15 సంవత్సరాల పాటు పనిచేసిన ఈవో ఐ.శ్రీనివాసరావు తనకు రెండు లక్షల 90 వేల రూపాయలు బ్యాలెన్స్‌ని మాత్రమే చూపించినట్లు తెలిపారు. తర్వాత వసూలు చేసిన 2.22 లక్షల రూపాయలు వెరసి 5 లక్షల రూపాయలు ఖర్చుగా తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వహించలేకపోవటం, ఇలా మారుతున్న అధికారులు రికార్డులను కొత్తవారికి అందజేయకపోవడంతో భారీగా దేవస్థానం ఆదాయానికి గండి పడినట్టు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గత 15 సంవత్సరాల నుండి సుమారు 70 లక్షల రూపాయల దేవుని సొమ్ము గల్లంతయినట్లు గ్రామస్తులు రైతులు ఆగ్రహం చెందారు. వెంటనే ఉన్నత అధికారులు వీటిపై తగు చర్యలు తీసుకొని దేవాలయ ఆదాయాన్ని సక్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చీడల హనుమంతరావు, బండారుపల్లి సురేష్, చెన్నుపాటి శరత్,ఆంజనేయులు, జాలాది ఆంజనేయులు, జాగర్లమూడి రవి, రైతులు పాల్గొన్నారు.

నష్ట నివారణపై సమగ్ర నివేదిక రూపొందించండి

మంత్రి వీరాంజ నేయస్వామి ఆదేశం

విశాలాంధ్ర-టంగుటూరు : తుఫాను దాటికి కొండపి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లు, వాటి పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదిక రూపొందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులతో మంత్రి డీ.బీ.వి స్వామి సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో పాడైపోయిన సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇతర రోడ్ల వివరాలు సేకరించి వాటి పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదిక అందించాలన్నారు. పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టుల స్థానంలో కొత్త వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా ఎంత మేర పాడయ్యాయో వివరాలు సేకరించి త్వరితగతిన నివేదిక అందజేయాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారుల్ని ఆదేశించారు.

ఉద్యోగులు విధి నిర్వహణలో ఆదర్శంగా ఉండాలి

విశాలాంధ్ర-మార్కాపురం :
ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణ తోటి ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాలని, వయోజన విద్య విశ్రాంత డిప్యూటీ డైరక్టరు డాక్టర్ ఏ వీరారెడ్డి, సాధనా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూధన శాస్త్రీ అన్నారు. మార్కాపురం ఆకాశవాణి కేంద్రంలో ప్రోగ్రాం ఎగ్జిక్యుటీవ్లుగా ఉన్న పి.ప్రశాంత్ కిరణ్, జి.దివ్య బదిలీపై విజయవాడ ఆకాశవాణీ కేంద్రానికి వెళు న్న సందర్భముగా శుక్రవారం కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ ఇద్దరు అధికారులు జిల్లాలోని కళాకారులను ప్రోత్సహించి ఆకాశవాణిలో వారితో ప్రోగ్రాములు నిర్వహించి జిల్లా సాంస్కృతిక, జానపద. కళా రూపాలను వెలుగులోనికి తీసు కొచ్చారని అన్నారు. ఇంకా రైతులకు, విద్యార్థులకు, మహిళలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను రూపొందించి శ్రోతలను, ప్రజల మన్ననలు పొందారని అన్నారు. అటు డైరెక్టర్ స్థాయిలో ఇటు ప్రజలతో మన్ననలు పొంది మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. కళాకారులను ఎప్పుడైనా ప్రోత్సహించడం జరుగుతుందని ప్రశాంత్ కిరణ్ తెలిపారు. విజయవాడ కేంద్రంలో కూడా మంచి కార్య క్రమాలను ప్రసారం చేస్తామని దివ్య చెప్పారు. ఈ సందర్భముగా పలువురు ఉద్యోగులు, కళాకారులు, కవులు, వారిరువురిని సన్మానించారు.

ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : మాంథా తుఫాన్ దాటికి పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని గొబ్బూరు సర్పంచ్, ప్రకాశం జిల్లా ఇంటలెక్చువల్ విభాగ అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ తక్షణమే పంట నష్టం అంచనా గ్రామస్థాయిలో వ్యవసాయ, ఆదాయ మరియు రెవెన్యూ అధికారులను పంపించి గ్రౌండ్ సర్వే చేసి డిజిటల్ ఫోటోలు డ్రోన్ సర్వే ఆధారంగా నష్టాన్ని డాక్యుమెంట్ చేసి తక్షణ ఆర్థిక సహాయంగా పంట నష్టానికి ఎకరాకు (10,000- 25,000)తగిన నష్టపరిహారం ఇవ్వాలి, అలాగే జంతువు నష్టం చెట్లు కూలిన రైతులకు వేరు ప్యాకేజీలు ఇవ్వాలని కోరారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కనిగిరి : రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కనిగిరి లోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికవడం జరిగింది. ఏపీ మోడల్ స్కూల్ లోని 7,9 తరగతులు చదువుతున్న వై.ప్రశాంత్, ఎన్‌వి మోహన్, టి చంద్ర కంచర్లవారిపల్లిలో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న కే ప్రసన్న, ఎన్ నందినిలు ఒంగోలు సింగరాయకొండలో జరిగిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్, బేస్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి తులసి తెలియజేశారు. ప్రిన్సిపల్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిటి టీచర్ జాన్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేవిధంగా కృషిచేసి మోడల్ స్కూల్ కీర్తిని చాటాలని ప్రిన్సిపల్ పద్మావతి తులసి పిటి టీచర్ జాన్ విద్యార్థులకు సూచించారు.

వాలీబాల్ పోటీలకు ఎంపికైన పాకల విద్యార్థులు

విశాలాంధ్ర - సింగరాయకొండ : ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన జిలా స్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు బాల బాలికల వాలీబాల్ పోటీలలో సింగరాయకొండ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాకల నుండి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు శుక్రవారం వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి వాలిబాల్ పోటీలలో ప్రతిభ ను సాటిన డి. రవివర్మ, సి.హెచ్. హేమంత్ నవంబర్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు తూర్పుగోదావరిలోని కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియపరిచారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర- చీమకుర్తి : చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శు క్రవారం రోజు ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ గోపరపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు అధ్యక్షతన ప్రారంభమైంది. మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, కౌన్సిల్ సభ్యులు,ఎక్స్ ఆఫ్ యు సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 309 అంశాలపై జరిగింది 39 అంశాలను కూడా అందరూ ఆమోదించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామంలో వివాహ వేడుక శుక్రవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం లో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్దంపతులు నూతన వధూవరులు రామాంజనేయులు,వర్షిణి లను ఆశీర్వధించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీరాయపాలెం గ్రామ టిడిపి నాయకులు, మండలం లోని వివిధ హొదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి హెూం శాఖా మంత్రి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జార్జి ఇంజనీరింగ్ కళాశాల, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జార్జి కాలేజీ సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో కృషి చేయాలని సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజబాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కిట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్‌లతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ ఆధ్వర్యంలో : జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు పట్టణ పోలీసు స్టేషన్ నుంచి రహదారిలో పరిగెత్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ ఎస్ఐలు సైదాబాబు, అంకమరావులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర- కురిచేడు : పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేసారు. శుక్రవారం కురిచేడు మండలంలో తుఫాన్ వల్ల దెబ్బ తిన్న పొగాకు పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బముగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని గత సంవత్సరం కూడా గిట్టిబాటు ధర లేక రైతులు అప్పులు పాలై వున్నారని ఈ సంవత్సరం అయినా పంట వచ్చి గిట్టుబాటు ధర వస్తుంది అనుకుంటే తుఫాన్ తీవ్రంగా నష్టం చేసింది అన్నారు. ఇన్సూరెన్స్ చేద్దాము అనుకున్న పొగాకు రైతులకు ఆ అవకాశం లేకుండా పోయింది అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పొగాకు పంటలను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అధికారులు త్వరగా పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక

పంపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, జడ్పీటీసీ నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ వీరగంధం కోటయ్య, మాజీ జడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ సంఘం అధ్యక్షులు యోగిరెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సైదా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రాజయ్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గోగుల ముడి లింగారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ నాయకులు పాల్గొన్నారు.

బైకు,కారు ఢీ..వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని వ్యక్తి గాయపడిన సంఘటన మండలంలోని శ్రీనివాస నగర్‌లో శుక్రవారం జరిగింది.శ్రీనివాస్ నగర్‌కు చెందిన నూతి వెంకటస్వామి (54) ద్విచక్ర వాహనంపై పశువుల మేత కోసం వెళుతుండగా నామ్ హైవే జంక్షన్ వద్ద కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.ప్రమాదంలో గాయపడిన వెంకటస్వామిని 108 ఆంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - పర్చూరు : పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు తెలిపారు.శుక్రవారం డీపీఓ ప్రభాకర్‌రావు పర్చూరులోని పలు ప్రాంతాలను సందర్శించారు.తుఫాను వలన కలిగిన వరద ప్రభావిత ప్రాంతాలను చేయాలని అధికారులకు సూచించారు.క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని తెలిపారు.వీరి వెంట గ్రామ కార్యదర్శి ఆళ్ళ మస్తాన్‌రావు,డిప్యూటీ ఎంపీడీవో భీమినేని హరిప్రసాద్,శానిటేషన్ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో 'గాదె'

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని నూతలపాడు గ్రామ వైసీపీ నాయకులు యర్రం వెంకట సుబ్బారెడ్డి వివాహ మహోత్సవానికి పర్చూరు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధు సూదన రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వేడుకలో పలువురు వైసీపీ నాయకులుపాల్గొన్నారు.

వైద్యశాలకు కుర్చీ బహుకరణ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు హోమియో వైద్యశాలకు గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సుభాని,కుటుంబ సభ్యులు వైద్యశాలకు కుర్చీని బహుకరించారు. హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ సుభాని కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ యర్రాకుల తిరుమలేశ్వరరావు,కరీముల్లా,బాజీ,ఆశా రత్నకుమారి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు కృషి వల్లభాయ్ పటేల్ కృషి

విశాలాంధ్ర - పర్చూరు : జాతీయ సమైక్యతకు విశేష కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను పర్చూరు ఎస్సై జీవి చౌదరి,ట్రైన్ ఎస్సై పులి గోపి ప్రశంసించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా రెండు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు.దీనిలో ఉత్సాహంగా పోలీస్ అధికారులు,పోలీసు సిబ్బంది, యువకులు,క్రీడాకారులు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎజెండాలోని 19 అంశాలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కట్టమంగ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో ఎజెండాలోని 19 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదించారు.వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఎజెండాలోని అంశాలను సమావేశంలో చదివారు,కౌన్సిల్ సభ్యులు కూడా ఎక్కువ మంది గైర్హాజరయ్యారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్,డిఈఈ మధుసూదనరావు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటిత

పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏపీ చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

విశాలాంధ్ర - రేపల్లె : ప్రాణాలను అర్పించి సాధించుకున్న కార్మికుల హక్కులను,చట్టాలను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఏఐటీయుసీ నాయకులు బండారు శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.ఏఐటీయుసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయం వద్ద ఏఐటీయుసీ పతాకాన్ని బండారు శ్రీనివాసరావు ఎగురవేశారు.అనంతరం బాలాజీ,శ్రీనివాసరావులు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయుసీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాటిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయుసీ అని అన్నారు.ప్రాణాలను అర్పించి సాధించుకున్న 8 గంటల పని దినాలు,కార్మిక చట్టాలను సాధించుటలో వీరోచిత పోరాటాలను నిర్వహించిదన్నారు.కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ తీసుకువచ్చిదని బాలాజీ, శ్రీనివాసరావులు ఆరోపించారు.పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాలను తిప్పికొట్టాల న్నారు. భవన నిర్మాణ కార్మికులు కె.సత్యనారాయణ, రాజుద్దీన్,చేనేత కార్మిక సంఘం నాయకులు పార్థసారథి,ఎఐవైఎఫ్ నాయకులు వి.శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతతో సమస్యలు పరిష్కారం

మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : కార్మికులు ఐక్యతతో కొనసాగుతూ తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చుని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు అన్నారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు,ఏఐటీయూసీ నాయకులు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా రేపల్లె మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు విచ్చేసి ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యం పెంచుకొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తే తప్పనిసరిగా మీ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు,ఏఐటీయూసీ కన్వీనర్ సింగం వాణిశ్రీ,ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కనిగంటి రమేష్ ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు కోన శ్రీనివాసరావు,రేపల్లె మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు,ఏఐటీయూసీ నాయకులు ఆవుల సాంబశివరావు,నాంచారయ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహా నాయకుల ప్రాణ త్యాగాలు అర్పించి కార్మికుల హక్కులను కాపాడుకున్నారని ఈ సందర్భంగా ఆ మహా నాయకుల త్యాగాలను గుర్తు చేసుకుని జోహార్లు అర్పించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ కార్మికులు,రింగ్ రోడ్ సెంటర్‌లోని ఆటో కార్మికులు,ఇసుకపల్లి గోడౌన్ కార్మికులు ఏఐటీయూసీ జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, కనకారావు,ఎస్.కె గౌస్,ఇసుకపల్లి గోడౌన్ కార్మికులు ఎం.వసంతరావు, అమర్తులూరి చంటి,రవీంద్ర,బి.రామయ్య, సిహెచ్ సునీల్,కే.రాము మున్సిపల్ కార్మికులు ఎన్ సుబ్రహ్మణ్యం, వై వేణు, జి శివ పార్వతి, ఎస్ శివరామకృష్ణ, మండే శాంత కుమారి, పి కోటయ్య, టి శ్యామల, వై పోతురాజు, టి.వెంకటరమణ,సుజాత,డి.అర్జున్‌రావు,ఎస్.శ్రీనివాసరావు,ఎం.శంకర్,ముత్యాల లక్ష్మణరావు, వై.వెంకన్న,ఎస్.నాగరాజు,శీలం కోటయ్య తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాలులో శుక్రవారం వాడి వేడిగా జరిగింది.పిపిపి పద్ధతిలో అద్దంకికి మినీ బైపాస్ రోడ్డు నిర్మించడాన్ని ఒకటవ వార్డు కౌన్సిలర్ కొత్త గొర్ల వెంకట సుబ్బారావు వ్యతిరేకించారు.గత ప్రభుత్వ హయాంలో టిడిపి కౌన్సిలర్లు వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టలేదని టిడిపి మహిళా కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో చైర్ పర్సన్‌తో వాగ్వాదానికి దిగారు.చైర్ పర్సన్ దీటుగా సమాధానం ఇచ్చారు.గత ప్రభుత్వంలో అన్ని వార్డులలో సమానంగా అభివృద్ధి పనులు చేసినట్లు ఆమె తెలిపారు.వచ్చే కౌన్సిల్ సమావేశంలో గత ప్రభుత్వంలో మున్సిపాలిటీలో వార్డులలో జరిగిన అభివృద్ధి పనుల నివేదికలతో రావాలని మున్సిపల్ ఏఈ లోకేష్‌కు చెప్పారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 27 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించారు.కమిషనర్ రవీంద్ర,వైస్ చైర్మన్లు పద్మేష్ అనంతలక్ష్మి మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి,టిపిఎస్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.ఆయన క్యాంప్ కార్యాలయంలో పూనూరు గ్రామానికి చెందిన తెలగతోటి శృతికి అత్యవసర చికిత్స కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ.80,000ల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు.అత్యవసర వైద్యం కోసం అర్హులకు తక్షణమే సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా ప్రతినిత్యం కృషి చేస్తానన్నారు. బోయపాటి సాంబ శివరావు,ఈదల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి పెనుగొండ పేరుపై

ఆర్యవైశ్య సంఘం హర్షం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గా పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవోను విడుదల చేశారు.దీనిపై మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విస్సం శెట్టి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామానికి పేరు మార్పుపై ప్రభుత్వానికి పలుమార్లు అభ్యర్థులు పంపాము అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద వాసవి మాత ఆలయం ఆ గ్రామంలోనే ఉందని అందువల్ల ఆ గ్రామానికి వాసవి పెనుగొండగా పేరు మార్చటం ఎంతో సముచితమన్నారు. పేరు మార్పుకు సహకరించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర రెవెన్యూ,స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు నేరెళ్ల కాశి, పెనుగొండ ఆంజనేయులు,కపిలవాయి శ్రీనివాసరా వు,మహిళా సంఘం అధ్యక్షురాలు గొల్లపూడి అరుణలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 01। నవంబరు । 2025

కారంచేడు సమీపంలో రోడ్డు ప్రమాదం

ఆటో,లారీ ఢీ...ఇద్దరు మృతి

విశాలాంధ్ర - కారంచేడు : మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.పర్చూరు-చీరాల ప్రధాన రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు దంపతులు మృతి చెంద గా,మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం,పర్చూరు నుండి చీరాల వైపు ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఆటోను,చీరాల నుండి పర్చూరు వైపు బియ్యం లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది.ఢీ తీవ్రతతో ఆటో ధ్వంసమైపోగా,అందులో ఉన్న సింగమ్మ రాఘవులు అనే దంపతులు (ఉప్పుటూరు గ్రామం,పర్చూరు మండలం) తీవ్ర గాయాలతో మృతి చెందారు.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ శివకుమార్ (వేటపాలెం మండలం,కొత్తపేట గ్రామం)తో పాటు మరో నలుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఒక రెండేళ్ల బాలుడు కూడా ఉన్నాడు.అందరినీ చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు.ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు రహదారిపై భారీ వాహనాల వేగం,పాదచారుల నిర్లక్ష్యం కారణంగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మానవ నిర్లక్ష్యమా లేక రహదారి లోపమా : ఈ ఘటన మళ్లీ రహదారి భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది.రహదారిపై సరిగా డివైడర్లు లేకపోవడం,రాత్రివేళల్లో లైటింగ్ సదుపాయం తక్కువగా ఉండటం,భారీ వాహనాలు నిర్లక్ష్యంగా నడపడం వంటి కారణాలతో ఇటీవలి నెలల్లో ఈ ప్రాంతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. స్థానికులు రహదారి భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

- అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్

విశాలాంధ్ర - సంతమాగులూరు : మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం కింద ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈసందర్భంగా మొక్కజొన్న,బొప్పాయి తోటలు నేలకొరిగాయి.అలాగే మిరప పంట పూత,పిందెలు రాలిపోయాయని చెప్పారు.తక్షణమే పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులను ఆదేశించాలన్నారు.పంటలు కోల్పోయిన రైతులకు విత్తనాలు,ఎరువులు ఉచితంగా ఇవ్వాలన్నారు.అంతేకాకుండా రైతులు తీసుకున్న రుణాలను తీర్చేందుకు ఆరు నెలల గడువు పొడిగించడంతో పాటు వడ్డీ మాఫీ చేయాలన్నారు.వారికి ఇన్సూరెన్స్ క్లైయిమ్ ను ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైసీపీ శ్రేణులతో కలిసి అద్దంకి నియోజకవర్గంలో పర్యటించి,రైతులు,ప్రజల సమస్యలను తెలుసుకుంటామని పేర్కొన్నారు.

గురిజేపల్లిలో శానిటేషన్ పనులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మొంథా తుఫాన్ ప్రభావంతో గురిజేపల్లిలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో శుక్రవారం స్పెషల్ శానిటేషన్ పనులు చేపట్టారు.గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటరమణ,శ్రీను ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మోహన్ చంద్ పారిశుద్ధ్య కార్మికులతో సైడు కాలువల్లో మురుగు,వ్యర్థాలను తొలగింపజేశారు.అలాగే దోమలు వృద్ధి చెందకుండా డ్రైనేజీలో వీధుల వెంట బ్లీచింగ్ చల్లించారు.దీంతో పాటు ఎబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయిస్తామని పేర్కొన్నారు.ప్రజలు ఇళ్లలోని చెత్తను వీధుల్లో వేయరాదని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమల బెడద నుంచి దోమతెరలు వాడాలని,కాచి చల్లారిన నీటిని తాగాలని పలు సూచనలు చేశారు.

గజ ఈతగాళ్లకు యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : సూర్యలంక తీరంలో సముద్ర స్నానాలకు వచ్చేటువంటి యాత్రికులను అలలు తాకిడి ప్రమాదాల నుంచి రక్షిస్తున్నటువంటి గజ ఈతగాళ్లకు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ యూనిఫామ్స్ అందజేశారు. సూర్యలంక పర్యాటక ప్రాంతానికి సముద్ర స్థానాలు ఆచరించడానికి వస్తున్న టువంటి యాత్రికులు సముద్రంలో మునిగిపోకుండా అనే నిత్యం వారిని కాపాడుతున్న గజతగాళ్లకు యూనిఫామ్స్ అందజేయడం సామాజిక సేవా కార్యక్రమాల్లో ఒక భాగం అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పోలేరమ్మ దేవస్థానం కోశాధికారి రాగం శివరాంప్రసాద్,గండూరి మోహన్,సిగిరిశెట్టి సంజయ్ నాయుడు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పెన్షన్ పంపిణీ సకాలంలో పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని సిబ్బందికి సూచించారు.శు క్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయ తీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9840 మంది లబ్ధిదారులకు రూ. 4,28,40,000లు బ్యాంకు ద్వారా అధికారులకు ఇచ్చారు.170 మంది పంపిణీ అధికారులు శనివారం ఉదయం 6.30 గంటల నుండి పంపిణీ ప్రా రంభించారని 10 గంటలకు 90 శాతం పంపిణీ పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కేజిఏ శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

కట్టుపల్లి బుజ్జి కుటుంబ సభ్యులకు సురేష్ పరామర్శ

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిధిలోని యాజలి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన వార్డు మెంబర్ కట్టుపల్లి ఏసుమణిమ్మ అత్తమ్మ అయినా కట్టుపల్లి బుజ్జి మృతదేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరాల వెంకట సురేష్ పూల మాలాలు వేసి నివాళులర్పించారు.ఆమె మృతికి గల కారణాలను ఆమె కుమారుడు అయిన సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా అయిన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పో యిందన్నారు.నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోన రఘుపతి బుజ్జమ్మ కు టుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నట్లు తెలిపారు.అనంతరం మృతురాలి కుమారుడు సుబ్బారావుకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు.వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట గొంతుకోలు యాకాబు,ఏపూరి ఏసుబాబు,బంగారయ్య, మాజీ సర్పంచ్ ఏపూరి పురుషోత్తం చౌదరి,గాలి మార్క్ ఇసాక్ బొలిమేర శశి,మద్దాల జాన్,గాలి గాబ్రియల్ తదితరులు ఉన్నారు.

రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : రక్త దానం చెయ్యండి,చేపించండి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణం పొయ్యండని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న సూర్య కాళి ఫంక్షన్ హాల్ లో శు క్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది,స్థానిక ప్రజలు, యువత రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణకు,శాంతియుత వాతావరణాన్ని కల్పించడా నికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా రక్తదానం చేయుటకు మనం ముందుండాలని జిల్లా ఎస్పీ పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిహెచ్ఎంఓ వి.సొమ్లు నాయక్, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పి పి.విజయ సారధి,ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ,బాపట్ల పట్టణం ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్,చీరాల ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ భరత్,రాజేష్లు,సిబ్బంది,పోలీస్ సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : భారతదేశం ఉప ప్రధానిగా,హోం మంత్రిగా వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు నిరుపమానమని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు.శుక్రవారం వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా యూనిటీ ఫర్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ ఐకమత్యంతో దేశసమగ్రతను కాపాడుకోవాలని వల్లభాయ్ పటేల్ ఆనాడు సూచించారన్నారు.దానిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్క భారతీయుడు కులమత బేధాలు వదిలి ఐకమత్యంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు 135 అర్జీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.అర్జీలను సంబంధిత అధికారులకు పంపి త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు.135 అర్జీలు రాగా పెన్షన్ కోసం 20 అర్జీలు,ఇళ్ల స్థలాల కోసం 110 అర్జీలు,ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో చీరాల మండల తెదేపా అధ్యక్షులు గంజి పురుషోత్తం,యర్రా శివ నాగ మల్లేశ్వరి,గూడూరు శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాల వేడుకల్లో ఆదర్శమల్టీమీడియా సభ్యులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలం లోని ఏల్చూరుకు చెందిన మీడియా మిత్రుడు బలుపునూరి వెంగళరెడ్డి కుమారులకు నూతన వస్త్రాల బహూకరణ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు సంతమా గులూరు మండలం ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ వారు హాజరయ్యారు. ఈసంద ర్భంగా చిన్నారులను ఆశీర్వదించి,ఆశీస్సులు అంద జేశారు.అనంతరం వెంగళరెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన ఆతిథ్యం స్వీకరించారు. ఆ సంఘం అధ్యక్షుడు అంగలకుదిటి కోటేశ్వరరావు, ఉపాధ్య క్షుడు పిల్లలమర్రి అశోక్ కుమార్,కార్యదర్శి షేక్ నాగూర్ వలి,ట్రెజరర్ సన్నెగంటి ఆంజనేయులు, ఉపకార్యదర్శి ధూళిపాళ్ల చంద్రశేఖర్,సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, గుండు మల్లి అనిల్ కుమార్,కంభంపాటి వినోద్ బాబు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం

- ఎమ్మెల్యే ఆనందబాబు

విశాలాంధ్ర - కొల్లూరు : వరదలు తుఫాన్లతో లంక గ్రామాల రైతులు ఏటా నష్టపోతున్నారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం కొల్లూరు మండలంలోని పెదలంక,చింతలంక,ఈపూరు లంక సుగ్గన లంక,చిలుమూరు లంక గ్రామాల్లో తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న అరటి,తమలపాకు,కంద,పసుపు,కూరగాయ పంటలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులను పరామర్శించారు.పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ రావడంతో రైతులకు తీరం నష్టం ఏర్పడిందన్నారు.ప్రభుత్వం నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటుందని దెబ్బతిన్న పంటల నష్టం అంచనాలు వేయించి త్వరగా ప్రభుత్వం పరిహారం అందచేసేలా కృషి చేస్తానన్నా రు.ఉద్యాన శాఖ ఏడితో రైతులతో ఉదాసీనంతో వ్యవహరించి పంట నష్టాలు నమోదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ,మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవ..ఇప్పుడు ప్రజా సేవలోకి...

విశాలాంధ్ర - బాపట్ల : రాజకీయాల్లోకి ప్రజా సేవ చేయటానికి విశ్రాంత సైనికుడు సిద్ధమయ్యారు.అతని పేరు పిట్టు ధనుంజయ రెడ్డి. ఇప్పటి వరకు తాను చేసిన వృత్తి భారత సైన్యంలో సేవలందించడం దేశానికి సేవ చేసి ఇప్పుడు ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి తన తొలి అడుగులు ప్రారంభించడానికి సిద్ధమయ్యారు.మొట్టమొదటిగా రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్,బాపట్ల వైసీపీ ఇన్‌ఛార్జి కోన రఘుపతిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రజాసేవ చేయాలనే తన సంకల్పాన్ని ఆయనకు వివరించారు.మొత్తం మీద ప్రజాసేవ చేయడానికి ఊహించని విధంగా ముందుకు వచ్చిన ధనుంజయ రెడ్డి రాకతో కర్లపాలెం పంచాయతీ రాజకీయాలు జోరందుకున్నాయి.

నల్లమడ వాగును పరిశీలించిన 'కోన'

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మొంథా తుఫాను ప్రభావంతో జమ్ముల పాలెం,జిల్లెలమూడి,మూలపాలెం గ్రామ ల పరిధిలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు ప్రవాహ ఉధృతిని మాజీ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.జిల్లెలమూడి వంతెన వద్ద తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లమడ వాగును రైతులుతో కలసి పరిశీలించి సహాయక చర్యలలో భాగంగా కట్టలు తెంచుకొని గ్రామం మీదకు ముంచుకొస్తున్న వరదను అరికట్టేందుకు రైతులకు గ్రామ ప్రజలకు తగు సూచనలు చేసి వరద ముంపు తగ్గేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఆయన వెంట వైసీపీ నాయకులు కొక్కిలిగడ్డ చెంచయ్య,కటికల యెహోషువలు పాల్గొన్నారు.

బాపట్లలో క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా క్యాండిల్ ర్యాలీని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ జెండా ఊపి క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు.పోలీస్ అమరవీరుల సంస్మ రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు యువతలో సేవా భావం,దేశభక్తి పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,స్థానికులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



దళితుల విచ్ఛిన్నతకు రాజకీయ పార్టీల కుట్రలు

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నకుమార్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశవ్యాప్తంగా దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు రాజకీయ పార్టీలన్నీ కుట్రపడ్డాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నకుమార్ తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ దళితుల ఐక్యతపై దేశ వ్యాప్తంగా రాజకీయంగా చేసిన కుట్ర అని ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలన్నారు.ఎస్సీ వర్గీకరణను మొట్టమొదటిగా పంజాబ్‌లోని హర్యానాలో చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే దీనికి బీజం వేస్తే దీన్ని దేశం మొత్తం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం,దేనికి నిదర్శనం అని రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతా ఉందా ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా ఈ దేశ సంపద అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవి,మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడికొండ సుబ్బయ్య,తానికొండ ఆనందబాబు,చింత సురేష్ బాబు,బండి కళ్ళ రవిబాబు,సక్కి ప్రభంజన్,సక్కి సంజీవ్,బల్లెం లక్ష్మణ్,సలగల చంటి,నెల్లి సూరిబాబు,కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు: నగరంలో రిమ్స్ శానిటేషన్ వర్కర్స్, నగరముతా వర్కర్స్ యూనియన్,ల ఆధ్వర్యంలో ఎఐటియుసి యూనియన్ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఏఐటియుసి జండాలు ఎగరవేశారు. ముఠా వర్కర్స్ రాష్ట్ర నాయకులు సుభాన్ నాయుడు ఎఐటియుసి జెండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులను కలరాస్తున్నదని స్వాతంత్రం రాకముందు కార్మిక రంగం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లుగా తీసుకొచ్చారని. ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ పరం చేస్తున్నారని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీ కరణ, పనిగంటలు పెంపు, పనిగంటల పెంపు కార్మిక వ్యతిరేక కోడ్ రద్దు కై ఉద్యమించవలసిన అవసరం ఉందని కార్మికరంగం ఐక్యత తో సాధ్యం అవుతుంది అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసరావు ముఠా కార్మిక సంఘం నగర కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు,వెంకట్రావు రిమ్స్ శానిటేషన్ యూనియన్ నాయకులు హనుమయ్య, సుబ్బారావు, బాబురావు, షాజిత్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు ఆలకూరపాడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-టంగుటూరు : ఈ నెల 30వ తేదీన డి.ఆర్.ఆర్.ఎం. మున్సిపల్ ఉన్నత పాఠశాల ఒంగోలు క్రీడామైదానం నందు జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలబాలికల వాలీబాల్ ఎంపిక పోటీలలో ఉమ్మడి ప్రకాశంజిల్లా వాలీబాల్ జట్టుకు ఆలకూరపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వర్లు తెలిపారు. బాలుర విభాగంలో ఎన్.సాయి వినేష్, బాలికల విభాగంలో పి.సుచరిత, యు. దేదీప్య ఎంపికయ్యారని ఎంపికైన విద్యార్థులు నవంబర్ 1, 2, 3 తేదీలలో ఎన్టీఆర్ స్టేడియం, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా నందు జరుగు 69వ రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 17 స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి పి.వెంకటరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు టి.అన్నపూర్ణ, పి.రాజ సులోచన, ఎన్.నిర్మల, ఎం.చెన్నయ్య, ఎ.విజయలక్ష్మి, బి.అరుణ కుమారి, పి.సుబ్బారావు, డి.బి.భూషణ్ రెడ్డి అభినందించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఒంగోలు : భారత దేశపు ఉక్కుమనిషి, దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సెట్నల్ సిఈఓ శ్రీమన్నారాయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూదేవిని మాజీ మంత్రి సురేష్ పరామర్శ

విశాలాంధ్ర-ఒంగోలు: టంగుటూరు మండలం కొనిజేడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త దాసరి సునీల్ కుమార్ తల్లి భూదేవి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ ఒంగోలు ఉపాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కాగా శుక్రవారం మాజీ మంత్రి కొండేపి వైసిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్ ఆసుపత్రిలో ఆమెను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మాజీ మంత్రి సురేష్ వెంట కొణిజేడు గ్రామ మాజీ ఎంపీటీసీ ఈద వెంకటరెడ్డి, గ్రామ వైసిపి కార్యకర్తలు గున్నపునేని వెంకటరెడ్డి, వీరయ్య తదితరులు ఉన్నారు.

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మొంథా తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలోని దెబ్బతిన్న అన్ని రకాల పంటలను అధికారులు పరిశీ లించి పంట నష్టం అంచనా వేసి నివేదికను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలన్నారు. అదేవిధంగా అన్ని రకాల పంటలకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సిఐ ప్రసాద్‌కు సన్మానం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన డి ప్రసాద్ ని జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకన్న మరియు వారి మిత్రులు కలిసి స్టేషన్లో కలిసి శుక్రవారం సన్మా నించారు. ఆనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

బాలవెంగన్నపల్లి రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర- వెలిగండ్ల: మండలంలోని వెదుళ్ళ చెరువు పంచాయతీ నందు బాల వెంగన్నపల్లి గ్రామం నందు మొంథా తుఫాన్ కారణంగా వాగు కొట్టుక పోవటంతో బాల వెంగన్న పల్లి గ్రామస్తులు రాకపో కలు పూర్తిగా నిలిచిపోవడంతో శుక్రవారం కనిగిరి ఎమ్మెల ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర్ రెడ్డి, బిపిఎం అన్నెబోయిన వెంకటేశ్వర్లు స్పందించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించా లన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

దేశాయిపేటలో...

విశాలాంధ్ర - వేటపాలెం : ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేటపాలెం మండలంలోని దేశాయిపేటలో ఏఐటీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడిందని కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. స్వతంత్ర పోరాటంలో కార్మికులను సంఘటితం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు సాధించుకున్నామన్నారు.

బాపట్లలో....

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భ దినోత్సవ వేడుకలలో బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షులు కేవీబి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి బాబు, గౌరవ అధ్యక్షులు నిమ్మల అప్పయ్య కమిటీ సెంబరు రామయ్య, రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

చీరాలలో....

విశాలాంధ్ర - చీరాల : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చీరాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి కింద హరిప్రసాద్ నగర్ సెంటర్ వద్ద జెండా ఆవిష్కరించారు. తదుపరి ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో, గడియారస్తంభం సెంటర్ వద్ద, ముంతావారి సెంటర్ వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ప్రతి కేంద్రంలో కార్మిక సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జాతీయ గీతం ఆలపిస్తూ ఏఐటీయూసీ జెండాకు వందనాలు అర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సామ్యూల్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో శతాబ్దంపైగా అజేయంగా కొనసాగుతోందని, కార్మికుల ఐక్యతతోనే సామాజిక సమానత్వం సాధ్యమని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సమైక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చీరాల పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో ఉత్సాహంగా నిర్వహించిన ఈ వేడుకల్లో పలు యూనియన్ల ప్రతినిధులు, కార్మిక నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో....

విశాలాంధ్ర - అద్దంకి : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం రాంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కేఎల్‌డి ప్రసాద్ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోట్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో వీధి విక్రయదారులు కోటేశ్వరరావు, కేశవులు, ఉదయలక్ష్మి, సురేష్ రాంబాబు పాల్గొన్నారు.

కర్లపాలెంలో....

విశాలాంధ్ర - కర్లపాలెం : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కర్లపాలెంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీముల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, కార్మికుల చట్టాలను కుదించి, కార్మిక హక్కులను కాలరాసే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని భవిష్యత్తులో దీటైన సమాధానం చెబుతామన్నారు.

జనని సేవారత్న అవార్డుకు 'అల్లూరు' ఎంపిక

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మండల1వ విద్యాధికారిగా పనిచేయుచున్న డాక్టర్ అల్లూరు శివ కోటేశ్వరరావుకు విశ్వ జనని సేవా రత్న అవార్డు శనివారం శ్రీపొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం, హైదరాబాదులో ప్రతిభా పురస్కార ప్రధానం జరుగుతుంది. అవార్డు గ్రహీత పర్చూరు మండల విద్యాశాఖ అధికారి శివ కోటేశ్వరరావు కారంచేడులో ఎయిడెడ్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రవేశం జరిగింది. ఆ తర్వాత పదోన్నతలలో భాగంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందడం జరిగింది.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - నిజాంపట్నం : అనారోగ్యంతో బాధపడుతున్న నీరు పేద ప్రజలకు ఆర్థిక చేయూతగా సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన నర్రా పూర్ణయ్యకు మంత్రి అనగాని ఆదేశాల మేరకు టీడీపీ నేత అనగాని శివ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య చొరవతో రూ.42 వేల చెక్కును శుక్రవారం రేపల్లెలో టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అందజేశారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు మరక నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలి

సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు టి.కస్తూరిబాయ్

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టుగా ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలని జోన్-3, సమాచార, పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు టి.కస్తూరి బాయ్ తెలిపారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు పట్టిక, పలు దస్త్రాలను ఆమె పరిశీలించి సంతకాలు చేశారు. ప్రభుత్వం ఆశించిన మాదిరిగా మీరంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. జిల్లా పరిపాలన వ్యవస్థకు అనుబంధంగా పని చేయాల్సిన బాధ్యత సమాచారం శాఖపై ఉందన్నారు. సిబ్బంది అందరూ కార్యాలయపు సమయపాలనను తప్పక పాటించాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. కార్యాలయమునకు వచ్చే ఉత్తర ప్రత్యుత్తరముల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా సిబ్బంది పని చేయాలన్నారు. సిబ్బంది అందరూ అధికారి సూచనల మేరకు సంతోషకరమైన వాతావరణంలో పని చేసి, వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి.వెంకట్రమణ, జిల్లా పౌర సంబంధాల అధికారి టి.మోహన్ రాజు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు షేక్ మస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించండి: డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను అనంతరం గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై డిప్యూటీ ఎంపీడీవో ప్రత్యేక దృష్టి పెట్టారు. తుఫాను అనంతరం గ్రామ పంచాయతీలో చేపట్టవలసిన అత్యవసర పారిశుద్ధ్య కార్యక్రమాలపై పర్యవేక్షణలో భాగంగా నరసాయపాలెం గ్రామపంచాయతీని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన సైడ్ కాలవ పూడికతీత పనులను పారిశుద్ధ కార్యక్రమాలను అయన పరిశీలించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్ట వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు క్లోరినేషన్ పూర్తిస్థాయిలో జరిపించాలని పంచాయతీ కార్యదర్శులనుకి ఆదేశించారు.